విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : బుధవారం సా॥ 6-21
సహారీ : గురువారం ఉ॥ 04-45

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలు అనుసరణీయం

విశాలాంధ్ర-మచిలీపట్నం : మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలు అనుసరణీయమని, మహిళా విద్యకు ఎనలేని కృషి చేసిన మహనీయుడని జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్ మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక వలంద పాలెంలో పూలే విగ్రహానికి జాయింట్ కలెక్టర్, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, వైసీపీ యువనాయకులు పేర్ని కిట్టు, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జేసీ, డిఆర్వో అధికారులు సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే అట్టడుగు ప్రజల కోసం, మహిళా స్థితిగతులను మెరుగు పర్చుటకు మహిళా విద్య వ్యాప్తికి మహాత్మా జ్యోతిబా పూలే ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లా బిసి సంక్షేమశాఖాధికారి ఎ. శ్రీనివాసరావు సభకు స్వాగతం పలికారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమాధి కారి ఇన్నీసా బేగం, జిల్లా మత్స్యశాఖాధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ కో-ఆర్డినేషన్ సూపరింటెండెంట్ హరనాద్, బిసి సంక్షేమశాఖ, వివిధ సంక్షేమశాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు

విశాలాంధ్ర-మచిలీపట్నం : దళితులపై మైనారిటీలపై జరుగుతున్న దాడులకు అకృత్యాలకు నిరసనగా సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్‌ను చిలకలపూడి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ ప్రజాస్వామ్యంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని నోరు విప్పడానికి కూడా వీలు లేకుండా రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలను లింగం ఫిలిప్ ఖండిస్తూ అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని, ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విధానాన్ని మానుకోవాలని సూచించారు.

అరెస్టుతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

విశాలాంధ్ర-గన్నవరం : అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సీపీఐ, దళిత, మైనార్టీ, ప్రజా సంఘాలు చలో విజయవాడ పిలుపు మేరకు పెద్దువాసుదేవరావును, పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషిని మంగళవారం ఉదయం గన్నవరం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పెద్దు వాసుదేవరావు మాట్లాడుతూ రాష్టంలో దళితులు, మైనార్టీలపై దాడులు అకృత్యాలు నానాటికి పెరుగుతున్నాయని విమర్శించారు. డాక్టర్ సుధాకర్‌ను రాష్ట ప్రభుత్వం మానసికంగా వేధింపులకు గురిచేసింది అన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్సీ హత్య చేసి డోర్ డెలివర్ చేసారని తెలిపారు. కడప జిల్లా పశుసంవర్ధక డైరెక్టర్ దళిత డాక్టర్ అచ్చన్నను కిడ్నాప్ చేసి హత్య చేసిన ఘటన దుర్మార్గమన్నారు. మైనార్టీల మహిళలపై దాడులు అకృత్యాలు జరుగుతున్నా సీఎం జగన్‌కు చీమకుట్టినట్లు లేదని, కర్నూలు జిల్లా ఎర్రబాడు గ్రామంలో హాజీరా అనే 22 ఏళ్ల యువతి అత్యంత కిరాతకంగా హత్యాయత్నం చేసినా పట్టించుకోలేని రాష్ట ప్రభుత్వాన్ని విమర్శించారు. అరెస్టలతో ఉద్యమాలు ఆపలేరని భవిషత్‌లో రాష్ట ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని హెచ్చరించారు.

యలమర్రులో 'మా నమ్మకం నీవే జగన్'

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని యలమర్రు గ్రామ సచివాలయ పరిధిలో సచివాలయ గృహ సారధులు, వాలంటీర్లు ఇంటి, ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామ పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షులు మూల్పూరి నరేంద్ర సోమవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించటమే ప్రభుత్వ ధ్యేయంగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు సచివాలయ పరిధిలో ఇటీవల నియమితులైన గృహసారథులు, వాలంటీర్ల ద్వారా పరిశీలించటం జరుగుతుందని ఆయన అన్నారు. గృహ సారధులు, వాలంటీర్ల సమక్షంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుంటూ, అర్హత ఉండి పథకం అందని వ్యక్తులను గుర్తిస్తూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి అర్హత ఉన్న ప్రతి పథకం అందే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ వెంకటేశ్వరరావు, వెలగల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

పెదపూడిలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి ఉప ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్/104 వైద్య సేవలను 62 మందికి నిర్వహించారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలని పరిశీలించారు. వారి ఎత్తు, బరువు, రక్తహీనత లాంటి అంశాలపై వైద్య నిపుణురాలు డాక్టర్ నిహారిక పరీక్షలు నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. అలాగే రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రత్న కుమారి, డీఈవో కే. కోమలి, ఎం ఎల్ హెచ్ పి కమల, ఆశా వర్కర్స్ డి వెంకటేశ్వరమ్మ, సిహెచ్ భవాని, ఎన్ వెంకటేశ్వరమ్మ, సిహెచ్ భవాని, డ్రైవర్ బి రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. కూచిపూడి లో మొవ్వ పిహెచ్సి వైద్యనిపుణులు ఎం వేదరాజ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

జగనన్న విద్యా కానుకలు భద్రపరచడానికి స్థల పరిశీలన.

విశాలాంధ్ర-కూచిపూడి : 2023-24 విద్యా సంవత్సరానికి పాఠశాలకు కేటాయించే జగనన్న విద్యా కానుకకిట్లు భద్రపరచడానికి సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు మంగళవారం మొవ్వ శ్రీ మండపకనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతన భవనంలోని గదులను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరంలో గల విద్యార్థులను బట్టి మండలంలోని 59 పాఠశాలలు (8 జడ్పీ హైస్కూల్స్, ఒక ఎయిడెడ్ హై స్కూల్, 3 ఎంపీ యూపీ పాఠశాలలు, 47ఎంపీ ఎలమెంటరీ పాఠశాలలు) లో విద్యార్థుల హాజరును అనుసరించి 5,700 మందికి పైగాకేటాయించే జగనన్న విద్యా కానుకలు త్వరలో విడుదలయుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. ఈ. ఎం.ఏ.టి. డైరెక్టర్ వి ఎస్.మస్తానయ్య, ఎస్. ఎస్.ఏ. సి.ఎం.ఓ. జి గోపాల రావు లతో పాటుమొవ్వ హైస్కూల్ హెచ్ఎం, ఎన్.వి. శ్రీధర్,, సి ఆర్ పిలు తాతా సమర్పణరావు, కంచర్ల ఆంజనేయులు సిహెచ్ శ్రీమన్నారాయణ, పంది కృష్ణార్జునరావు, సిహెచ్ నాగరాజు, సిహెచ్ హిమజ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

విశాలాంధ్ర-చల్లపల్లి : గంజాయిని విక్రయిస్తూ యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్న గంజాయి వికుక్షేత్రలపై పటిష్టమైన నిఘా ఉంచినట్లు అవనిగడ్డ డీఎస్పీ మహబూబ్ బాషా తెలిపారు. చల్లపల్లి సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో చల్లపల్లి సీఐ బి. భీమేశ్వర రవికుమార్ ఆధ్వర్యంలో ఘంటసాల ఎస్ఐ కె.శ్రీనివాసు సిబ్బందితో కలిసి గంజాయి విక్రేతలపై నిఘా ఉంచి జి.కొండూరు గ్రామానికి చెందిన పాము కార్తీక్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరుకు చెందిన కవర్ల అద్దులను గుర్తించినట్లు తెలిపారు. పాము కార్తీక్ చింతూరు వెళ్లి అద్దు అనే వ్యక్తి వద్ద గంజాయి కొని ఘంటసాల మండలంలో విక్రయిస్తున్నారనీ, అతడిని పాపవినాశనం కరకట్టపై అదుపులోకి తీసుకుని 2.06 కిలోల గంజాయి, రూ.210 నగదు, సెల్ఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గంజాయికి బానిసలుగా మారిన వారికి ఎన్జీవోల సహాయంతో జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహిస్తారని వివరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించారు. గంజాయి విక్రయాలపై సమాచారాన్ని పోలీసులకు తెలియచేయాలనీ, గంజాయి విక్రేతలపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో చల్లపల్లి సీఐ భీమేశ్వర రవికుమార్, ఘంటసాల ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర కూచిపూడి : వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. నిడమోలులో మంగళవారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిందిగా కోరారు. గ్రామంలోని ముస్లిం ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పీటిసి రాజులపాటి పార్వతి, వైస్ ఎంపీపీ డొక్కు వెంకటేశ్వరరావు, సర్పంచి కొమరగిరి అంజలి, అధికారులు సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ (తహసిల్దార్) జి సుధా ప్రవీణ్ (ఎండిఓ) బి రామారావు (పి ఆర్ ఏ ఈ), శివరామకృష్ణ ప్రసాద్ (ఆర్డబ్ల్యూఎస్ ఏఈ), వి భాస్కరరావు (హౌసింగ్ ఏఈ), సుందర రావు (ఏ డిఈ), విద్యుత్ శాఖ సిబ్బంది, కే.శివ ప్రసాద్(ఏవో), ఎం ఎస్. ఎస్ మూర్తి (పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి), సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మా నమ్మకం నువ్వే జగనన్న మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, ముస్లిం మత పెద్దలు, గ్రామస్తులు, పలువురు మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ఎమ్మెల్యే ఇండ్లపై అంటించారు.

'అగ్నిగుండం'గా..

విశాలాంధ్ర-కూచిపూడి : గత నాలుగు రోజులుగా రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు తల్లడుగుతున్నారు. తూర్పు దిక్కున ఉదయించిన సూర్యుడుఉదయం 8 గంటల నుంచి తన ప్రతాపాన్ని నిదానంగా ప్రజ్వరిల్లటంతో ప్రజలు బయట రావటానికి భయపడ్డారు. మధ్యాహ్నం మూడు గంటలకు కూడా సూర్యుడు తన ఉష్ణోగ్రతో ప్రజలను భయభ్రాంతులు చేశారు. ఫ్యాన్లు సైతం వేడిగాలలుతోపాటు వడగాలులు వీచటంతో విడుదల చేయడంతో పలువురు చెట్ల నీడను ఆశ్రయించటం ప్రారంభించారు. ఏప్రిల్ రెండవ వారంలోనే ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉంటే మే నెలలో వచ్చే రోహిణి కార్తీకి రోళ్ళు పగులుతాయేమోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-గుడివాడ : టిడిపి అధినేత చంద్రబాబుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర నాయకులు వెంపటి సైమన్, కె.జె.విక్టర్‌పాల్ అగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యలయంలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర నాయకులు వెంపటి సైమన్, కె.జె.విక్టర్‌పాల్‌లు మాట్లాడుతూ క్రైస్తవ సమాజాన్ని కించ పరిచిన చంద్రబాబు, క్రైస్తవ సంఘాలతో ఎలా సమావేశమవుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో బలవంతంగా క్రైస్తవ మతమార్పిడులు జరుగుతున్నాయని బహిరంగ వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు, నేడు క్రైస్తవుల ఓట్ల కోసం సమావేశాలు నిర్వహించడాన్ని ఖండించారు. చంద్రబాబు వ్యాఖ్యలకు సమాధానం చెప్పిన తర్వాతే, గుడివాడలో క్రైస్తవ సంఘాలతో సమావేశం నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి క్రిస్టియన్ సెల్ గుడివాడ పట్టణ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, నాయకులు మందా సువర్ణ బాబు, జాలాది పండు, విజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయసాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా మహాత్మా జ్యోతి రావు పూలే కృషి చేశారని ఆయన ఆశయ సాధనకు చిత్తశద్ధితో కృషి చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ తెలిపారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా నరేష్,సంఘం నేతలు తో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం వంద సంవత్సరాల క్రితమే పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు.సత్య సోధక్ సమాజ్ అనే ట్రస్టు స్థాపించి దాని ద్వార బాల్య వివాహాలునీ అరికట్టరని అయన గుర్తు చేశారు. వితంతువులు అయిన బాలికలు కు ట్రస్ట్ ద్వారా అండగా నిలిచిన చరిత్ర పూలేది అని కొనియాడారు.ఆయన భార్య సావిత్రి భాయ్ పూలేనీ కూడ బాగా చదివించి అందరికి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దారు అన్నారు.పూలే కన్న కలలు నిజం చేయాల్సిన బాధ్యత బీసీలు అందరిపై ఉందన్నారు. పూలే ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.. ఈ నెల 29వ తేదీన అనకాపల్లి లో బీసీ గర్జన నిర్వహించనున్నట్లు చెప్పారు.. ఈ సభకు రాజ్యసభ సభ్యులు అర్.కృష్ణయ్య హాజరు అవుతారని అన్నారు.ప్రాంతీయ పార్టీల కు ధీటుగా ఉన్న బీసీ సంక్షేమ సంఘం సత్తా ఏమిటో ఈ సభ ద్వార తెలియచేస్తామన్నారు.పూలే స్ఫూర్తితో బీసీల హక్కుల కోసం పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రచార కమిటీ రాష్ట్ర అద్యక్షులు నడకుదిటి వెంకటేశ్వరరావు, సంఘం నేతలు కిరణ్, పట్నాల హరి బాబు, మెండు జ్యోతి, పోతిన వర ప్రకాష్, విక్రమ్, కిరణ్, దినేష్, రామకృష్ణ, నాగుర్ బి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు టీవీ వితరణ

విశాలాంధ్ర-పెడన : స్థానిక పోలీస్‌స్టేషన్ కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు, మహాత్మా గాంధీ సేవా పురస్కార అవార్డు గ్రహీత కొల్లూరి చిన్నా రూ.25 వేల టీవీని అందజేశారు. పెడన పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవిచంద్ర కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కెసిటి వ్యవస్థాపకులు కొల్లూరి చిన్నా మాట్లాడుతూ పట్టణంలో సీసీ కెమెరాలు ద్వారా నిఘా ఏర్పాటు చేసి నేరాలు జరగకుండా ప్రజలకు మంచి చేయాలని చేస్తున్న ఎస్ ఐ రవిచంద్ర కుమార్ ప్రయత్నం విజయవంతం కావాలన్నారు ప్రజలకు మంచి చేసే విషయంలో మా సంస్థ ఎప్పుడు సహకరిస్తుందన్నారు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీస్ స్టేషన్ కు టీవీ ఇచ్చి సహకరించిన కెసిటి వ్యవస్థాపకులు కొల్లూరి చిన్నాని ఎస్ ఐ రవిచంద్ర కుమార్ అభినందించారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఏ ఎస్ఐ టి సురేష్ కుమార్ కెసిటి సభ్యులు కొల్లూరి రాజా కొల్లూరి చంటి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం విభజన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విభజన చట్టంలో ఉన్న అంశాలను అమలు చేయకుండా ప్రజలను బిజెపి వంచనకు గురి చేసిందని, మన హక్కులను సాధించుకునే వరకు కలసివచ్చే అన్ని పార్టీలను కలుపుకుని పోరాటాలు చేయాలని రాష్ట్ర ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి మహేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో విభజన చట్టం హామీలు,ప్రత్యేక హోదా అంశం అనే అంశాలపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చి హామీలను అమలు చేసే విధంగా మన పాలకులు కేంద్రంపై వత్తిడి తీసుకురాలేక పోవటం వలన రాష్ట్ర అనేక రకాలుగా నష్టపోయ్యిందన్నారు. నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విభజన హామీలు నెరవేర్చేందుకు కాలం పొడిగించి కేంద్రం మరో చట్టం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా జై హింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నాగిరెడ్డి దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ఏపీకి హామీలతో వరాల వాన కురిపించినట్లు జనరల్ గా అన్ని రాష్ట్రాలకు ఇచ్చే నిధులతో పాటు ఏపీకి కేటాయించి రాష్ట్ర విభజన హామీలతో ఇవ్వవలసిన దానికంటే ఎక్కువే ఇచ్చారని బొకాయిస్తున్నారన్నారు.ఆనాడు కేంద్ర మంత్రిగా ఉన్న వెంకయ్య నాయుడు హెూదా కన్నా ప్యాకేజీ మంచిదని ద్వంద వైఖరి అవలంబించి చివరకు ఏపీకి ఏది లేకుండా చేశారన్నారు.దళిత బహుజన ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ అంగడాల పూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటనే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రజాపక్షంగా కలిసి రావాలని కోరారు. విభజన చట్టంలో ఇచ్చినటువంటి హామీలు ఏమాత్రం కేంద్రం నెరవేర్చిందో నిధులు ఎంత కేటాయించిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హెూదా సాధన జేఏసీ చైర్మన్ చింత రాజశేఖర్ రావు మాట్లాడుతూ మే నెలలో నిరసన కార్యక్రమాన్ని విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్నామని దీనికి అన్ని పార్టీలను ఆహ్వానిస్తున్నామన్నారు.

చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి : కాగిత

విశాలాంధ్ర-పెడన : చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కాగిత.కృష్ణ ప్రసాద్ అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడుయక్కల. శ్యామలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మచిలీ పట్నం పాల్గొనడానికి వస్తున్న అధినాయకుడు చంద్రబాబు నాయుడికి పెడన నియోజకవర్గ పరిధిలోగల గూడూరు వద్ద కార్యకర్తలు ప్రజలతో కలసి అపూర్వ స్వాగతం పలకాలని కోరారు మధ్యాహ్నం రెండు గంటలకల్లా గూడూరు సెంటర్ కి చేరుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ పట్టణంలో పార్టీ సభ్యత్వం చాలా తక్కువగా ఉన్న నేపథ్యంలో సభ్యత నమోదు వేగవంతం చేయాలని అలాగే బాదు దే బాదుడు, మన రాష్ట్రానికి, ఓటర్ వెరిఫికేషన్ , హౌస్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని అన్నారు. వార్డ్ ఇంచార్జ్ బూత్ కన్వీనర్ బూత్ సభ్యులు అందరూ కలిసి పై కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ వైస్ చైర్మన్లు పూలబాబు, అబ్దుల్ ఖయ్యూం, వాహబ్ ఖాన్, బెజవాడ నాగరాజు, హమీదుల్లా, వెనిగళ్ల ప్రసాద్, పరసా జితేంద్ర, తదితరులు ప్రసంగించగా తమ్మ భీమయ్య, వంక ప్రసాద్, సేనాపతి పాల్గొన్నారు.

ఆటో, మోటారు రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆటో, మోటారు రంగ కార్మికుల సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం(ఇఫ్టూ-అనుబంధం)నగర అధ్యక్షుడు డి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం ధర్నాచౌక్ వద్ద ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం(ఇఫ్టూ-అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తానని హామీ ఇచ్చి అధికారానికి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆటో కార్మికులకు మాత్రం న్యాయం చేయలేదని విమర్శించారు.వాహన మిత్ర పథకం మాటున ప్రభుత్వం తన ఆటో,మోటారు కార్మిక వ్యతిరేక విధానాలను కప్పి పెడుతున్నదన్నారు.అందరికీ అందని వాహన మిత్ర, విపరీతమైన పెనాల్టీలతో, చలానాలతో తెచ్చిన జీవో నెంబర్ 21 కార్మికులకు తీవ్ర నష్టకరమైనదన్నారు. ఆటో కార్మికుల నెత్తి మీద పిడుగుల్లా ఈ చలానాలు, నిత్యం పెరుగుతున్న పెట్రోల్,డీజిల్,సీఎన్జీ గ్యాస్ ధరలు ఆటో కార్మికుల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.పెట్రో ఉత్పత్తు లపై జీఎస్టీ లేని కారణంగా వాటి ధరలు విపరీతంగా పెరుగుతూ ఉన్నాయని దుయ్యబట్టారు. ఈ సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వానికి,రవాణా శాఖాధికారులకి పలుమార్లు విన్నవించినా పరిష్కారం కాలేదని విమర్శించారు.ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముని శంకర్,ఎ.రవిచంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోటారు రవాణా రంగాన్ని, దానిపై ఆధారపడ్డ కార్మికులను దెబ్బతీసే రీతిలో ఇచ్చిన జీవోలను వ్యతిరేకించకుండా వాటిని జగన్ సర్కారు అమలు చేయడం శోచనీయమన్నారు. మోటారు రంగాన్ని ఆదాయ వనరుగా కాకుండా ఆ రంగంలోని కార్మికుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కొత్త ఆటోల కొనుగోలుకు సబ్సిడీలతో కూడిన బ్యాంక్ రుణాలు ఇప్పించాలని కోరారు.సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో నగర ప్రధాన కార్యదర్శి సీహెచ్. పెద్దిరాజు,నాయకులు డి.శ్రీధర్ బాబు, సీహెచ్. యాదగిరి,వై.అప్పారావు,పీవీ రమణ,ఆర్.శ్రీనివాసరావు, ఎల్.లక్ష్మణ,రఘు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

విశాలాంధ్ర-అవనిగడ్డ : అభివృద్ధే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి విద్య, వైద్యం, రైతులకు గిట్టుబాటు ధరలు, సాగునీరు, తాగునీరు అందించడంలో రాష్ట్రాన్ని మొదటి వరుసలో నిలబెట్టిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో అమరావతి పేరుతో తాత్కాలిక భవనాలను చదరపు అడుగులు 11 వేల నుండి 12 వేల రూపాయల వరకు నిర్మాణం చేపడితే ప్రస్తుత ప్రభుత్వం 2 వేల నుండి 3 వేల రూపాయలకు పారదర్శకంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. దాలిపర్రులో ఎత్తిపోతల పథకం ద్వారా 15 రోజులలో 5 వేల ఎకరాలకు 60 లక్షల రూపాయల వ్యయంతో పూర్తిచేయడం జరిగిందని అభివృద్ధి అంటే ఇదే అని ఎం.ఎల్.ఎ అన్నారు. 22ఎ భూములు 17 వేల ఎకరాలు 10 వేల మంది రైతులకు విముక్తి కలిగించి రిజిస్ట్రేషన్ అయ్యేలా చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హాయాంలో గత పాలకులు ఏం అభివృద్ధి చేశారో నియోజకవర్గ ప్రజలకు తెలిసిందేనన్నారు. ప్రతి సారి అభివృద్ధి గురించి మాట్లాడే ప్రతిపక్ష నేతలు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. 165 కోట్ల రూపాయలతో డెల్టా ఆధునికరణ పనులలో అవుట్‌ఫాల్ స్లూయిస్ పనులు చేయాల్సి ఉండగా వాటిని పక్కన పెట్టి అవసరం లేని వంతెన నిర్మాణం చేపట్టింది గత పాలకులు కాదా అని సింహాద్రి విమర్శించారు. ఎదురుమొండి- ఏటిమోగ బ్రిడ్జి జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేస్తారని, కోడూరు-అవనిగడ్డ రహదారి పనులు కూడా పూర్తి చేయడం జరుగుతుందని అవనిగడ్డలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అన్ని అమలు జరుగుతాయన్నారు. ఎం.ఎల్.ఎ సింహాద్రి మనస్సు పాషాణం అయితే మండలి మనస్సు వెన్నపూస అయితే వెన్నపూస ఊరికే కరిగిపోతుందని సింహాద్రి మనస్సు మాత్రం పాషాణం అయిన అభివృద్ధి వైపే మొగ్గుచూపుతారని గత కొన్ని సంవత్సరాలుగా రైతులకు ఉపయోగపడే పనులు మండలి చేయకపోగా 15 రోజుల వ్యవధిలో రైతులకు ఉపయోగపడే పనులు చేసిన సింహాద్రి విమర్శించడం మండలి స్థాయికి తగదన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం మాత్రం జగన్‌మోహన్‌రెడ్డి అడ్డా అని ఇది ఎప్పటికి వై.సి.పి జెండానే ఎగరడం కాయమన్నారు.

కాంట్రాక్టర్లకు రావాల్సిన బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-గుడివాడ : 2ఏళ్ళ నుండి మా బిడ్డలు, భార్యల పుస్తులు తాకటు పెట్టి పనులు చేసిన కాంట్రాక్టర్లు నేడు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నట్లు వెంటనే ప్రభుత్వం గుడివాడ మున్సిపల్ పనులు చేసిన 12 మంది కాంట్రాక్టర్లకు రావాల్సిన బాకాయిలు రూ. 4కోట్లు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చెపట్టామని, అసోసియేషన్ నాయకులు పాలంకి సారదీబాబు, ఎం.ఆర్.డి ప్రసాద్ ఆర్.మురళీ, రాజనాల సాయిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మార్చి 31లోపు బిల్లులు చెల్లించని సంఘటన ఈ ప్రభుత్వంలో చూడడం జరిగిందన్నారు. సిఎఫ్ఎంఎస్ పద్దతి తీసివేసి, కొత్త పద్ధతి ద్వార అన్‌లైన్‌లైను ద్వారా అములు చేయడం వల్ల ఒక్క బిల్లు కూడ రాలేదన్నారు. వెంటనే మున్సిపల్ కాంట్రాక్టర్లుకు రావాలసిన రూ. 4కోట్లు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల అప్పారావు కిషోర్, మురళీ, వీర్ల వెంకటేశ్వరావు, ఆలపాటి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ విధానాలు అమలు చేస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా

14 నుంచి సీపీఐ, సీపీఎం ప్రచార భేరి

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేసేందుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విజయవాడ నగరంలో 'మోదీ హఠావో- దేశ్ బచావో' పేరుతో పెద్దఎత్తున ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయా పార్టీలు నాయకులు తెలిపారు. ఈ మేరకు సీపీఐ నగర కార్యాలయంలో దాసరిభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశం కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రచారభేరి కరపత్రాన్ని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన తరువాత భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ నిరంకుశ ధోరణితో హిట్లర్ విధానాలను ముందుకు తీసుకువస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రజలు ఏమి తినాలో, ఏమి తినకూడదో, ఏలాంటి దుస్తులు ధరించాలో నిర్దేశిస్తుందన్నారు. కులతత్వాన్ని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని ఆరోపించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం గాల్లో విహరించే విమానాలు, భూమి ప్రయాణించే రైల్వేలు, సముద్రయానం చేసే ఓడరేవులు, షిపింగ్ యార్డులు, మానవతా దృక్పధంతో నిర్వహించే ఎల్ఐసీ వంటి సంస్థల్ని ప్రైవేటీకరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిఏటా 2 కోట్లు ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇప్పటికీ ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా యువతను మోసం చేస్తుందన్నారు. తాము అధికారంలో వస్తే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ఒక్కొక్కరి ఖాతా రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పిన హామీ ఏమైయిందని ప్రశ్నించారు. అదానీ, అంబానీలకు మొత్తం సంపద దోచిపెడుతున్నారని చెప్పారు. ప్రజల మధ్య మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యం చేసేందుకు కమ్యూనిస్టులు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా సీపీఐ, సీపీఎం నగర సమితిల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యాక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 14వ తేది రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తుమ్మపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్‌కు నివాళులర్పించి అక్కడ నుంచి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీగా చేరుకోవటం జరుగుతుందని చెప్పారు. ఎంబీ భవన్‌లో ప్రచార భేరి ప్రారంభ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో సీపీఐ జాతీయ కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు బినయ్ విశ్వం, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వివరించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ రెండవ సారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం విచ్చలవిడిగా వ్యవహరిస్తుందన్నారు. బీజేపీ విధానాలు ప్రజలకు మేలు చేసేవిగా లేవన్నారు. దేశంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని చెప్పారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తుంటే జీ హుజూర్ అంటూ ఆంధ్రప్రదేశ్‌లోని వైసీపీ ప్రభుత్వం మక్కీకి మక్కి అనుసరిస్తుందని ఆరోపించారు. విజయవాడ నగరంలో రూ.900 కోట్లుగా ఉన్న ఆస్తి పన్నును రూ.1200 కోట్లు పెంచాలని, చెత్త పన్ను ద్వారా రూ.250 కోట్లు రాబట్టాలని నిర్ణయించిందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్ ధర్ రూ.400 ఉంటే ఇప్పుడు దాదాపు రూ.1200 అయిందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేదు, విశాఖ రైల్వే జోన్ ఊసేలేదు, కడప స్టీల్‌ప్లాంట్‌ను పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మేయాలని చూస్తుందని విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తుందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై 10వేల కోట్లరూపాయల భారం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకమైన పద్ధతుల్ని అనుసరిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఎండగట్టాలనే ప్రయత్నంలో భాగంగా సీపీఎం, సీపీఐ పార్టీలు ప్రచార కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించటం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని నికరంగా ఓడించాలని గట్టిగా నిర్ణయించటం జరిగిందన్నారు. ఏప్రిల్ 15 నుంచి 26వ తేది వరకు నగరంలో నిర్వహించే ప్రచారభేరిలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, సీపీఎం నాయకులు భూపతి రమణ రావు, బోయ సత్యబాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

నేడు జగ్గయ్యపేటలో సీపీఐ రౌండ్‌టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ఈనెల 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిపో సెంటర్లో ఉన్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో టిడ్కో ఇళ్ళపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొంటారని, వారి అమూల్యమైన అభిప్రాయాలు, సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు.

రేపు సీపీఐ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం ఈ నెల 13వ తేది ఉదయం 10:00 గంటలకు విజయవాడ దాసరి భవనంలో జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

కళారూపాలతో ప్రజల్ని చైతన్యం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించటం కోసం 'బీజేపీ హఠావో-దేశ బచావో' నినాదంతో చేపట్టనున్న ప్రచారభేరి కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు వివిధ కళారూపాల ద్వారా ప్రజల్ని చైతన్య వంతం చేయాలని ప్రజానాట్యమండలి నగర ఇన్చార్జ్ లంక దుర్గారావు సూచించారు. సీపీఐ, సీపీఎం జాతీయ సమితి పిలుపుమేరకు విజయవాడ నగర సమితి ఈనెల ఏప్రిల్ 14 నుండి 26 వరకు జరుగు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రజానాట్యమండలి నగర సమితి సమావేశం కెవి భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. స్థానిక దాసరి భవన్‌లో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై ఏ విధంగా భారాలు మోపి వారి వెన్ను విరుస్తున్నారో వివరిస్తూ పాలకుల విధానాలను ఎండగడుతూ కళారూపాలు, పాటలు, స్కిట్స్ ద్వారా తెలియజేయటం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్రలో నగర కళాకారులు కూడా పాల్గొని జయప్రదం చేస్తామని తెలియజేశారు. ప్రజానాట్యమండలి జాతీయ కౌన్సిల్ సభ్యులు ఆర్. పిచ్చయ్య మాట్లాడుతూ గుంటూరు జిల్లా తెనాలి బీసీ కాలనీలో పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం ప్రాంగణంలో మూడు రోజులపాటు జరుగుతున్న కళాకారుల శిక్షణా శిబిరం పాల్గొని కళాకారులు వారి కళాలు మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు షేక్ నజీర్, కార్యదర్శి దోనెపూడి సూరిబాబు , దాసరి రంగారావు, ఎస్ కే భాష, కాళ్ళ చిన్నప్ప,జె. సుబ్రహ్మణ్య శర్మ, ఈది అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వీరులపాడు: మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం వి అన్నవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ మరియు బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.బీసీ సంఘం నాయకులు నాగులవంచ ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా కో కన్వీనర్ మంద పిచ్చయ్య హాజరయ్యాడు.ఆయన మాట్లాడుతూ భారతదేశ కుల నిర్మూలన కోసం పోరాటం చేసిన సామాజిక పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పులికొండ బ్రహ్మాచారి,కుడుపుగంటి పూర్ణయ్య, గుంజి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్టపై చెట్లు నరికిన వారిపై కేసు నమోదు

విశాలాంధ్ర-వత్సవాయి : మండలంలోని దబ్బాకుపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న గురురాజు చెరువు కట్టపై గల వేప,మొదలగు మహావృక్షాలను ఎటువంటి అనుమతులు లేకుండా వత్సవాయి గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం, దొంగతనంగా మహా వృక్షాలను నరికి దుంగలను దొంగిలించారని గ్రామ కార్యదర్శి లెనిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు దీనిపై సంబంధిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అభిమన్యు తెలిపారు... చెరువు కట్టపై మహావృక్షాలను సైతం లెక్కచేయకుండా నరికి దుంగలను అక్రమంగా తరలించారని దుంగల విలువ సుమారు లక్షల రూపాయల లోనే ఉంటుందని ఫిర్యాదులో కార్యదర్శి తెలిపారు.

అదుపుతప్పి లారీ బోల్తా

విశాలాంధ్ర-వీరులపాడు : అదుపుతప్పి 12 చక్రాల లారీ జుజ్జూరు గ్రామ శివారు తోటమూల వద్ద బోర్లా పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ క్లీనర్ ఇరువురికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇదే మలుపు వద్ద ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. నెలలో కనీసం రెండు, మూడు ప్రమాదాలైనా జరగటం దీనికి తార్కాణం. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై అనేక చోట్ల ప్రమాద సూచికలు లేకపోవడం ప్రమాదాలకు కారణంగా తెలియ వస్తుంది. రహదారి నిర్మాణం జరిగి చాలా మాసాలు గడిచినప్పటికీ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఇంతవరకు రహదారి కి తెలుపు రంగుతో మిడిల్ లైన్ సూచికలు వేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇకనైనా ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ చొరవ చూపి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వివాహితపై అసభ్య ప్రవర్తనపై ఫిర్యాదు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: వెలుగు పర్యవేక్షణలో పనిచేసే సేంద్రియ సాగువిధానం విభాగం గ్రామస్థాయి కార్యకర్త పట్ల అదే విభాగానికి చెందిన వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించటంతో బాధితురాలు అధికారులను ఆశ్రయించారు. ఆమె వివరాల ప్రకారం, సేంద్రియ విధానంలో గుళికల మందు తయారీపై అవగాహన కల్పించేందుకు పవన్ అనే ఉద్యోగి, బాధితురాలిని తన ద్విచక్రవాహనంపై మండలంలోని నరసాపురం రావాలని కోరారు. గ్రామానికి చేరిన అనంతరం వాహనం వేగం పెంచి, మరోవైపు వెళ్లటంతో అనుమానించి ప్రశ్నిస్తూ, సెల్‌ఫోన్ ద్వారా తన కుటుంబ సభ్యులకు సమాచారమందించే ప్రయత్నం చేసినట్లు తెలిపింది. దీంతో తన సెల్‌ఫోన్ లాక్కుని అసభ్యక రంగా ప్రవర్తించటంతో తాను కేకలు వేయగా, నిందితుడు పరారైనట్లు వాపోయింది. ఈ మేరకు పోలీసులకు, తమ విభాగం జిల్లా ప్రాజక్టు మేనేజర్‌కు ఆమె లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్ నుంచి పంజా సెంటర్ వరకు గణపతిరావు రోడ్ సీసీ రోడ్ పనుల్ని 51,53 డివిజన్ కార్పొరేటర్లు మరుపిళ్ళ రాజేష్, మహాదేవ్ అప్పాజీ, పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంబించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతు గతంలో బీటి రోడ్ ఉండటం వల్ల రోడ్ తరచుగా పాడవటం వర్షాకాలం లో రోడ్ మీద వర్షపు నీరు నిలిచిపోవటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు ఈ ఇబ్బందులు గమనించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు గారు ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్లలో వేయించడం జరిగింది. నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి గారు సహాయ సహకారాలతో అధికారులను పర్యవేక్షిస్తూ ఈ సీసీ రోడ్లు వేయించడం వల్ల రాబోయే 25 సంవత్సరాలు వరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు ఉండేలా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు చేపడుతున్నామని జగనన్న ప్రభుత్వం వచ్చాక రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

19 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని నెమలి గ్రామం నుండి అక్రమంగా ఒక లారీలో తరలిస్తున్న 19 టన్నులు రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం తిరువూరు మండలం మునుకోళ్ల గ్రామానికి చెందిన వ్యాపారస్తుడివిగా గుర్తించినట్టు తెలిపారు. ఆ వ్యాపార స్తుడిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపిన డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, విజిలెన్స్ సిఐ వసంత్ లు తెలిపారు.

మోడల్ ఎస్టీపీగా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రామలింగేశ్వర నగర్‌లోని 20 ఎంఎల్‌డీ సూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను మోడల్ ఎస్టీపీగా అభివృద్ధి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. నగర పర్యటనలో భాగంగా మంగళవారం కమిషనర్ కృష్ణలంక 15, 16 డివిజన్ రామలింగేశ్వరనగర్‌లోని 20 ఎంఎల్‌డీ సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఆర్ఎల్ నగర్ 20 ఎంఎల్‌డీ ఎస్టీపీ పునరుద్ధరీకరణ, అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణలోనే ఆయా అభివృద్ధి పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్‌లో నూతనంగా టాయిలెట్స్, కాంపౌండు వాల్ నిర్మాణం, గ్రీనరి ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రామలింగేశ్వర నగర్‌లోని 20 ఎంఎల్‌డీ సూయేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను మోడల్ సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌గా అభివృద్ధి చేసేందుకు, సహాయంతో కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు, విద్యుత్ ఉత్పత్తికి రామలింగేశ్వర నగర్‌లోని 20 ఎంఎల్‌డీ సూయేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రాజెక్ట్ మొత్తం అంచనా విలువ రూ.14.93 కోట్లని, అందులో రూ. 4.93 నగర పాలక సాధారణ నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్‌రెడ్డి, కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో తొలి సారిగా కృష్ణానదీ తీరాన ఫుడ్ ఫెస్టివల్

కృష్ణానది ఒడ్డున ఉన్న భావనిపురం పున్నమిఘాట్‌లో ఏప్రిల్ 15 నుండి ఏప్రిల్ 23 వరకు ఫ్లేవర్స్ ఆఫ్ ఇండియా థీమ్‌తో మొట్టమొదటి సారిగా కృష్ణానదీ తీరాన ఫుడ్ ఫెస్టివల్‌తో నగర పౌరులను ఆహ్లాద పర్చడానికి సిద్ధం చేస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. భారతీయ సుసంపన్నమైన సువాసనగల ఆహార సంస్కృతిని ముందుకు తీసుకురావడానికి వీఎంసీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. దేశంలో ఉన్న పలు ప్రసిద్ధిగాంచిన పంజాబీ, రాజస్థానీ, ఢిల్లీ, కేరళా, తందూరిలు మరీ ముఖ్యంగా తలుగు రాష్ట్రాల రుచికరమైన వంటకాలను తీసుకురాబోతున్నట్లు తెలిపారు. పౌరులకు రుచికరమైన ఆహారాన్ని అందించడమే కాకుండా స్టాండ్-అప్ కామెడీ, లైవ్ రాక్ బ్యాండ్, డ్యాన్స్ ఈవెంట్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా వీఎంసీ ఏర్పాటు చేయనుందని, జబర్దస్త్ కామెడీ షో నటీనటులతో కామెడీ షో కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రథమ ర్యాంక్ లక్ష్యం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛ్ సర్వేక్షన్-2023లో ప్రథమ ర్యాంక్ లక్ష్యంగా పెట్టుకొని నగర పాలక సంస్థ కమీషనర్ ఆదేశాల ప్రకారం అధికారులు ప్రణాళికలు తయారు చేసుకొని పని చేయటం జరుగుతుందని సీఎంహెచ్‌వో పీ.రత్నావళి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా 49వ డివిజన్ ఎర్ర కట్టపై ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్‌ను స్థానిక కార్పొరేటర్ బుల్లా విజయకుమార్ మంగళవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్సెల్ ప్లాంట్‌లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుట జరుగుతుందని, పబ్లిక్ అవసరాల దృష్ట్యా యురినల్స్‌ను ఏర్పాటు చేయటం జరుగుతోందని చెప్పారు. నగరాన్ని క్లీన్ సిటీగా ఉంచి మొదటి ర్యాంక్ వచ్చేందుకు సహకరించాలని నగర ప్రజలను కోరారు. ఈ కార్యక్రంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై రూ.11 వేల 660 జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నిబందనలు ఉల్లంఘించిన వారిపై మొబైల్ కోర్టు న్యాయమూర్తి యూ.రామమోహన్ రూ.11వేల 660 అపరాద రుసుం విధించారు. ప్రతివారం జరిగే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు. రామ్మోహన్ మంగళవారం సర్కిల్-2 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. సర్కిల్-2కు చెందిన శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై 34 కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారు, నగర వీధుల్లో విచ్చలవిడిగా పశువులను రోడ్లుపైకి వదిలేస్తున్నవారిపైన రోడ్లుపై చెత్త వేసే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపర్చారు. వీటిని పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై ఆయా నేరాలు రుజువు కావటంతో వారికి న్యాయమూర్తి రూ.11,660 జరిమానాను విధిస్తు తీర్పు చెప్పారు.

సీపీ క్రాంతిరాణా సీఐకి అభినందనలు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్లలో సంచలనం సృష్టించిన ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసును ఛేదించిన కంచికచర్ల పోలీసులు విజయవాడ పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 3 న కంచికచర్లలో సంచల నం సృష్టించిన ఇద్దరు మైనర్ బాలిక ల మిస్సింగ్ కేసును ఎటువంటి ఆదారం లేకపోయినా కంచికచర్ల పోలీసులు చేదించి, ఇద్దరు మైనర్ బాలికలను ఈ నెల7న విశాఖ పట్టణంలో కనుగొన్నారు. గ్రామానికి చెందిన బొద్దుకోల్ల మానస కీసర బిజెటి కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువు చున్నది. మానస తల్లి బొద్దుకొల్ల నాగమణి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు, రూరల్ జోన్ డిసిపి మేరీ ప్రశాంతి, బాలికల మిస్సింగ్ గురించి వెంటనే అప్రమత్తమై తగు సూచనలు చేశారు. నంది గామ ఏసిపి జి. నాగేశ్వరరెడ్డిని, నంది గామ రూరల్ సి ఐ నాగేంద్ర కుమార్ ని, కంచికచర్ల, ఎస్సై సుబ్ర హ్మణ్యంని, కానిస్టేబుల్ శ్యామ్, నాగమల్లేశ్వర రావు, రవీంద్ర హోం గార్డ్ రోజారావు లను విజయవాడ రూరల్ జోన్ డిసిపి మేరీ ప్రశాంతి ఉన్నారు.

IN THE COURT OF HON'BLE XIV ADDL JUDGE-CUM ADDLFAMILY JUDGE COURT, VIJAYAWADA
F.C.O.P No. 11/2021

Between :
KOTTAPALLI PADAMA - Petitioner
And
KOTTAPALLI NARSARAJU - Respondent

Respondent: Kotappali Narsaraju
S/o. Late Satyanarayana Raju
C/o. Kothapplai Krishna Murthy Raju, Beside Jayaram theatre Gandhi Nagar Vijayawada-Krishna District (NTR District).

In the above F.COP petition filed by the petitioner against the respondent for dissolution of Marriage with the respondent and for a decree of divorce held on 02-06-1991 and other reliefs and same was posted for your appearance on 18-04-2023.

If you have any objection in the above F.COP you should appear before the above said court on 18-04-2023 at 10:30am failing which Hon'ble court will passExparte order against you.
(By court order)

Kottapalli Padama
W/o. Narsaraju, (Petitioner)
Sataynaryanapuram, Vijayawada
Vijayawada Phone No: 7013837545,
10 /04/2023 9440532654

ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం కంచికచర్ల గ్రామానికి చెందిన బాణావత్ బుజ్జి భర్త నాగేశ్వరరావు (లేటు) కాగా నన్ను గ్రామములో బాణావత్ బుజ్జి అని కాకుండా అలియాస్ నాగమల్లేశ్వరి అని పిలుస్తుంటారు కానీ రికార్డుల ప్రకారం నా ఒరిజినల్ పేరు బాణావత్ బుజ్జి నా పేరు బాణావత్ బుజ్జి గానే పిలవాలని పత్రికా ప్రచురణ ద్వారా తెలియజేయుచున్నాను.

బాణావత్ బుజ్జి
కంచికచర్ల 9701535917

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP NO.303/2021

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
T. BABU RAO & others - Opponents.
Opp No.3: Thandu Bhavya Jeevani,
D/o. T. Babu Rao, D No.14-32,FF 2, Annapurna Residency, Tulasinagar, 5th Road End, Vijayawada.
Opp No.5:Chatragadda Sudhakar,
S/o. Ch. Babu Rao, Physical Education Teacher, ZP High School, Vuyyuru.

Please take notice that the suit filed by the Disputant for Recovery of Rs.5,03,443/- with subseque nt interest, costs etc., posted to 21-04-2023 for your appearance In case of your failure to appear before the Hon'ble Deputy Resgi strar of Chits/Arbitrator, D No.56-6- Maruthi Colony, Opp.Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijay awada-10, on 21-04-2023 either in person or thro ugh an advocate the matter will be decided exparte

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP NO.306/2021

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
M. KAMAL KUMAR & others - Opponents.
Opp No.3:Kunisetty Venkata Ramalinge swara Vamsi, S/o.K.Atmanandam, MG. PTNR. M/ Venkata Krishna Constructions, 30-2-191, 2nd Floor, 4/11, Brodipet, Guntur.

Please take notice that the suit filed by the Disputant for Recovery of Rs.9,29,796/- with subseque nt interest, costs etc., posted to 21-04-2023 for your appearance In case of your failure to appear before the Hon'ble Deputy Resgi strar of Chits/Arbitrator, D No.56-6- Maruthi Colony, Opp.Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijayawada-10, on 21-04-2023 either in person or throug h an advocate the matter will be decided exparte

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP No.66/2022

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
M/S.Lakshmi Chandana Silks & Others - Opponents
Opp No.6:kondeti Yesu Gangadhara Rao, S/o.k.Veera Bhadra Rao,
Prop: M/s. Navya Milk Supplies, Chinakakani, Mangalagiri, Guntur Dist.

Please take Notice that the suit filed by the Disputant for recovery of Rs.51,308/- with subsequent interest, costs etc., posted to 21-04-2023 for your appearance. In case of your failure to appear before the Hon'ble deputy registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp : Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijayawada-10, on 21-04-2023 either in person or through an advocate the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP No.298/2021

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
T. ANURADHA & Others - Opponents
Opp No.4:Kota Anjaneyulu, So.K.Kotaiah, Prop.M/s. Prasanna Garments, D.No.11-450M, NCC Road, Old Mangalagiri, Guntur Dist.

Please take Notice that the suit filed by the Disputant for recovery of Rs.2,88,524/- with subsequent interest, costs etc., posted to 21-04-2023 for your appearance. In case of your failure to appear before the Hon'ble deputy registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp : Priya Children Hospital, Panta kaluva Road, Patamata, Vijayawada-10, on 21-04-2023 either in person or through an advocate the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP NO.307/2021

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
Veronica Digital Press & Others - Opponents.
Opp No.3: Sathanur Krishna Murthy Kannan, S/o.P.Krishna Murthy, Prop:M/s. Devisri Enterprises. D No.28-10-27, 1st Floor, Sai Manasa Complex, Masjeed Street, Arundelpet, Vijayawada.

Please take notice that the suit filed by the Disputant for Recovery of Rs.15,97,600/- with subseque nt interest, costs etc., posted to 21-04-2023 for your appearance In case of your failure to appear before the Hon'ble Deputy Resgi strar of Chits/Arbitrator, D No.56-6- Maruthi Colony, Opp.Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijay awada-10, on 21-04-2023 either in person or thro ugh an advocate the matter will be decided exparte

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP NO.03/2022

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
I. NAGA MALLESWARA RAO & Others - Opponents.
Opp No.1:Inturi Naga Malleswara Rao, S/o.I. Raghavulu, Prop:M/s.Kingdom Hollywood Shoes, D No.4-16-444, 4th lane. Potti Sriramulu Nagar Guntur.
Opp No. 2: Bethapudi Babujee, S/o.B.Veeraiah. Prop.M/s. Chaitanya Associates, Opp.Southern Grand Annexe, Papaiah Street, Gandhi Nagar, Vijayawada.

Please take notice that the suit filed by the Disputant for Recovery of Rs.1.78,095/- with subsequent interest, costs etc., posted to 21-04-2023 for your appearance In case of your failure to appear before the Hon'ble Deputy Resgistrar of Chits/Arbitrator, D No. 56-6- Maruthi Colony, Opp.Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijaya wada-10, on 21-04-2023 either in person or through an advocate the matter will be decided exparte

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP NO.04/2022

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
SHAIK BAJIVALI & Others - Opponents.
Opp No.2: Yalamanchili Sridhar, S/o.Y.Babu Rao, Prop: M/s. Sri Vijaya Durga Power Tool Works, 58-5-26/2, Road No.3, Patamata, Vijayawada.
Opp No.3:karumanchi Rambabu, S/o.K.Subba Rao, Zonal Sales Head, APIS India Ltd, Viayawada

Please take notice that the suit filed by the Disputant for Recovery of Rs.3,01,609/- with subsequent interest, costs etc., posted to 21-04-2023 for your appearance In case of your failure to appear before the Hon'ble Deputy Resgistrar of Chits/Arbitrator, D No. 56-6- Maruthi Colony, Opp.Priya Children Hospital, Pantakaluva Road, Patamata, Vijaya wada-10, on 21-04-2023 either in person or through an advocate the matter will be decided exparte

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP No.188/2021

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
M.BALA NAGU & Others - Opponents
Opp No.1:Moturi Bala Nagu, S/o.M.Kiran Kumar, Prop.Yuva Digital Studio, 8th Line,Kuppurao Colony, Mangalagiri, Guntur Dist.
Opp No.3: Matangi Angaiyya, S/o. M.Angaiyya, Office Aide, o/o.The Publishing Pvt.Ltd, The Hindu,100 Feet Road, Auto Nagar, Vijayawada.

Please take Notice that the suit filed by the Disputant for recovery of Rs.40.646/- with subsequent interest, costs etc., posted to 21-04-2023 for your appearance. In case of your failure to appear before the Hon'ble deputy registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp : Priya Children Hospital, Panta kaluva Road, Patamata, Vijaya wada-10, on 21-04-2023 either in person or through an advocate the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023

Before the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator at Vijayawada
ACP No.297/2021

Between :
Margadarsi Chit Fund PVT. Ltd,
Rep by its Manager Governorpet, Vijayawada. - Disputant
and
P. SWARNA LATHA & Others - Opponents
Opp No.1:Papana Swarna Latha, W/o.P.Satyanarayana, Prop.M/s. Swarna Latha Handlooms. Sramika Nagar, Ratnala Cheruvu, Mangalagiri, Guntur Dist.
Opp No.2:Papana Satyanarayana, S/o.P.Anjaneylu, Prop.M/s. Satyadeva Handlooms, D No.11-28-50, Masjid Street, Ratnala Cheruvu, Mangalagiri, Guntur Dist.

Please take Notice that the suit filed by the Disputant for recovery of Rs.2,05,236/- with subsequent interest, costs etc., posted to 21-04-2023 for your appearance. In case of your failure to appear before the Hon'ble deputy registrar of Chits/ Arbitrator, D.No.56-6-7A, Maruthi Colony, Opp : Priya Children Hospital, Panta kaluva Road, Patamata, Vijaya wada-10, on 21-04-2023 either in person or through an advocate the matter will be decided exparte.

(By order of the Hon'ble Deputy Registrar of Chits / Arbitrator)
FOREMAN CUM MANAGER
Margadarsi Chit Fund Pvt. Ltd
Governorpet, Vijayawada.
Vijayawada. 10-04-2023